జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 1 | నవంబర్ | 2025 | పేజీలు : 5

## స్వామినేని రామారావు హత్యకు గురి కావడంపై డిప్యూటీ సీఎం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్త పరిచిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



**చింతకాని, ప్రజాజ్యోతి :** మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం సీనియర్ నేత సామినేని రామారావు రాజకీయ హత్యకు గురికావడంపై డిప్యూటీ సీఎం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దోషులను చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.కలుషిత హింసా రాజకీయాలకు తావు లేదని డిప్యూటీ సీఎం అన్నారు.శాంతి భద్రతలపై ఖమ్మం పోలీస్ అధికారులను సీరియస్ గా హెచ్చరించిన డిప్యూటీ సీఎం, క్లూస్ టీం, స్నిఫర్ డాగ్స్, సైబర్ టీం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అన్ని మార్గాలను ఉపయోగించి దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు.సీనియర్ నేత సామినేని రామారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని తెలియజేశారు. రామారావు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, పూర్తిస్థాయిలో ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.



# సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** శుక్రవారం ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు.ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. లాకారం ట్యాంక్ బండ్ నుండి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్పోర్ట్స్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో,స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు.యువత, ప్రజలు,వాకార్స్ అసోసియేషన్, సీనియర్ సిటీజన్స్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు,రామానుజం, కుమారస్వామి విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, సుశీల్ సింగ్,నర్సయ్య, డాక్టర్ ప్రదీప్ కుమార్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరా గాంధీ సేవలు దేశానికి ఆదర్శం ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, అక్టోబర్31 (ప్రజాజ్యోతి):** భారత తొలి మహిళ,మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలి మహిళ ప్రధానిగా ఆమె పనిచేసి ఉన్నారని, జీతం తీసుకోకుండా పరిపాలన మూడు పర్యాయాలుగా అందించారని, వారి పరిపాలనా సమయంలో నిరుపేదలు అభివృద్ధి చెందే విధంగా పరిపాలన ఉందని, బ్యాంకుల జాతీయకరణ, ఆహార భద్రత, పేదరికం నిర్మూలన, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య ,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పన బృహత్తరమైన పథకాలను నిరుపేదలకు అందించినారు అని అన్నారు. భారతదేశ నికే వెన్నుముకగా నిలిచి పరిపాలన అందించారని, ఆమ సేవలు నేటి తరం నాయకులు

మిగతా 2 లో...

# మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ అమరవీరులో వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం రూరల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 1,500 మందిపైగా దాతల నుంచి రక్తం సేకరించారు.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారని, ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. తలసేమియా రోగులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని, అందు కోసమే అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగా రక్తదాన

మిగతా 2 లో...

# తుఫాన్ ప్రభావిత నష్టపోయిన పంటలను పరిశీలించిన తుమ్మల యుగంధర్

- పంట నష్టాన్ని అంచనా వేసి అర్హులందరికీ పరిహారం



**రఘునాథపాలెం, ప్రజాజ్యోతి:** మండలంలోని మంచుకొండ, బూడిదంపాడు గ్రామాలలో రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్ గ ఆధ్వర్యంలో.ఇటీవల కురిసిన అకాల వర్షానికి అధికంగా నష్టపోయిన పత్తి పంటలను మరియు రైతు కుటుంబాలను పరామర్శించిన ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ . ఈ కార్యక్రమంలో భాగంగా నష్టపోయిన రైతు కుటుంబాలతో తుమ్మల యుగేందర్, మాట్లాడుతూ ,నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా అధిక వర్షాలకు నష్టపోయే పంటలు కాకుండా.. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం చేకూరే విధంగా పామాయిల్ తోటలను పెంచాలని, రసాయన ఎరువులు కాకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేయాలని కోరుతూ.వాటికి కావలసిన డ్రిప్ పైపులు మరియు మొక్కలను ఉచితంగా పంపిణీ చేసేలా ప్రభుత్వం ద్వారా కార్యక్రమమును చేపడుతామని రైతులకు భరోసా కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు , మరియు స్థానిక రైతులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన పోలీస్ కమిషనర్





(మొదటి పేజీ తరువాయి...)

శిబిరం ఏర్పాట చేసినట్లు తెలిపారు.ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఖమ్మం రూరల్, ముదిగొండ, కూసుమంచి, నేలకొండపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ లు మురళి, రాజు, సంజీవ్, సాగర్, ఎస్ ఐ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ సేవలు దేశానికి ఆదర్శం ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

ఆదర్శంగా తీసుకొని,వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆ మహానీయుడు విగ్రహానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. ఆమె వెంట తోట సుజలా రాణి కమల్ పాషా ,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్, ఆంగోతు రామారావు ,షరీఫ్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఈపిఎఫ్ఓ ఫించన్ దారులు జీవన ప్రమాణ పత్రం మొబైల్ యాప్ ద్వారా సమర్పించవచ్చు

- ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీనివాస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఈ.పి.ఎఫ్.ఓ. ఫించన్ దారులు జీవన ప్రమాణ పత్రం మొబైల్ యాప్ ద్వారా సమర్పించవచ్చని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ వరంగల్ ప్రాంతీయ కార్యాలయం తమ పరిధిలోని పింఛనుదారుల కోసం జీవన ప్రమాణ పత్రం సమర్పణ ప్రక్రియను మరింత సులభతరం చేసిందని,పింఛన్ దారులు ఇక పై ఫేస్ ఆధారిత గుర్తింపు యాప్, ఉమంగ్ యాప్ ద్వారా తమ జీవన ప్రమాణ పత్రాన్ని మొబైల్ ద్వారానే సమర్పించవచ్చని తెలిపారు.ఫేస్ ఆధారిత గుర్తింపు యాప్ ద్వారా పింఛనుదారులు కేవలం తమ ముఖాన్ని చూపించడం ద్వారా ధృవీకరణ పూర్తవుతుందని,గతంలో వృద్ధాప్యంలో ఉన్న పింఛన్ దారులకు వేలి ముద్రలు సరిగా నమోదు కాకపోవడం వల్ల పింఛను నిలిపివేయబడిన సందర్భాలు ఎదురయ్యాయని, ఇప్పుడు అలాంటి సమస్యలు తొలగనున్నట్లు తెలిపారు.పింఛన్ దారులు ఈ.పి.ఎఫ్.ఓ. నుండి పెన్షన్ కొనసాగించేందుకు ఫేస్ ఆధారిత గుర్తింపు యాప్ ద్వారా లేదా మీ సేవా,ఈ-సేవా కేంద్రాలు లేదా పోస్టాఫీస్ ద్వారా డిజిటల్ జీవన ప్రమాణ పత్రాన్ని సమర్పించవచ్చని తెలిపారు.

ప్రతి సంవత్సరం నవంబర్ నెలలోనే జీవన ప్రమాణ పత్రం సమర్పించాల్సిన అవసరం ఉండేదని, ఇక నుంచి ఏ నెలలో నైనా జీవన ప్రమాణ పత్రం సమర్పించవచ్చని మరింత సమాచారం కోసం వరంగల్ పీఎఫ్ కార్యాలయాన్ని 0870-2447772 ,9440965784 నంబర్లలో, ఖమ్మం జిల్లా పీఎఫ్ కార్యాలయాన్ని 0874-2223994 నంబరులో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని ఫించన్ దారులు వినియోగించుకోవాలని శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 15వ బెటాలియన్ లో ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలు



**సత్తుపల్లి అక్టోబర్31(ప్రజా జ్యోతి)** మండల పరిధి లోని గంగారం గ్రామం లో గల 15వ ప్రత్యేక బెటాలియన్ లో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎ. అంజయ్య పాల్గొని సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉక్కు మనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయి పటేల్ జీవిత చరిత్రను అతని యొక్క కటోర దీక్షను మరియు దేశ సమగ్రతకు, జాతి ఇక్యతకు అతను చేసిన సేవలను కొనియాడారు. అటువంటి మహనీయుల ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సంధర్భంగా ఎ. అంజయ్య అదికారులు మరియు సిబ్బంది చేత రాష్ట్రీయ ఏక్తా దివాస్ యొక్క ప్రతిజ్ఞన చేయించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవం లో భాగంగా వివిధ స్కూల్ విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన పోటీ నిర్వహించి,ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేసినారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ. శ్రీధర్ రాజా, రంగారెడ్డి మరియు బెటాలియన్ ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## కారేపల్లి లో ఘనంగా AITUC 106 వ ఆవిర్భావ దినోత్సవం.

- కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం.
- AITUC జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు రావి శివరామ కృష్ణ.



**కారేపల్లి, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని AITUC జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు రావి శివరామకృష్ణ అన్నారు.సింగరేణి మండల కేంద్రం, క్రాస్ రోడ్,సీతారాంపురం,మాదారం డోలమైడ్, ప్రాంతాల్లో AITUC 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కారేపల్లి క్రాస్ రోడ్ లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై రావి శివరామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు ద్వారా కార్మిక హక్కులకు భంగం వాటిల్లుతుందని కార్మికులు సమ్మె చేసే హక్కుని సంఘం పెట్టుకునే హక్కు ని వేతనాలు పెంచుకునే హక్కుని పూర్తిగా కోల్పోతారన్నారు.కార్మిక సంఘాలనే లేకుండా చేయటం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పే కుట్ర జరుగుతుందన్నారు. మాదారం డోలమైడ్ ప్రైవేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. అలా చేస్తే కార్మికులు తిరగబడి పోరాటాలు చేయాలన్నారు ఏఐటియుసి నాయకత్వంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిందేనన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి అసంఘటిత కార్మికుడికి 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, సిపిఐ సీనియర్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి చెన్నం శెట్టి భూషయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు వడ్డే వెంకటయ్య, బొమ్మల కృష్ణ, అమీర్ జానీ ఆటో యూనియన్ నాయకులు బట్టు శ్రీనివాస్, చిప్పలపల్లి సాగర్,చిలుముల వీరయ్య, జి. రవి, కంసాని ఉపేందర్, ఎస్.కృష్ణమూర్తి,వై. శ్రీను, రేఖ, ప్రసాద్, సందీప్, బాలు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 13 లోపు వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్
- నవంబర్ 15న ఇంటర్వ్యూ నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** నవంబర్ 13 లోపు వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంట్రాక్ట్,గౌరవ వేతనం పద్ధతిలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 12 ప్రొఫెసర్, 26 అసోసియేట్ ప్రొఫెసర్, 8 అసిస్టెంట్ ప్రొఫెసర్, 36 సీనియర్ రెసిడెంట్ , 2 ఐసియూ స్పెషలిస్ట్ పోస్టులను భర్తీ చేయుటకు నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్,ఆఫ్ లైన్ పద్ధతులలో నవంబర్ 4 నుంచి నవంబర్ 13 లోపు దరఖాస్తులు సమర్పించాలని,నవంబర్ 15 న ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోస్టులకు సంబంధించిన నియమ, నిబంధనలు, అర్హతలు ఖమ్మం జిల్లా వెబ్ సైట్ https://khammam.telangana.giv.in వైద్య కళాశాల వెబ్సైట్ https://gmckhammam.org నందు పరిశీలించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కు పితృవియోగం మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తండ్రి కల్లూరు మున్సిపాలిటీ వాస్తవ్యులు సత్యనారాయణ మరణ వార్త తెలిసి బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు సంతాపం తెలిపారు.సత్యనారాయణ మరణం బాధాకరమని పేర్కొన్న నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

## కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు కు శుభాకాంక్షలు

- ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్



**సత్తుపల్లి అక్టోబర్31(ప్రజాజ్యోతి):** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి కిష్టారం ఓసి ప్రాంగణంలో కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు అడిషనల్ జనరల్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొని అడిషనల్ జనరల్ మేనేజర్ నరసింహారావు ను అభినందిస్తూ,పుష్పగుచ్ఛం ఇచ్చి,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతికి వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనలో స్ఫూర్తి దాయకమైన విజయాలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ అభినందిస్తూ కిష్టారం ఓసి అధికారులు , ఉద్యోగుల సమన్వయంతో కిష్టారం ఓసి లక్ష్యం ఉత్పత్తి సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పై అధికారులతో సంప్రదించి ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ ,రామారావు ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ ఓసి, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి, జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ఖాజా మొయినుద్దీన్,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్,అఫ్రోజ్ ,నాయకులు రషీద్ ,పొట్టి కిరణ్ ,రాజు, శ్రీధర్, రాజ్ కుమార్ ,శుక్రు, రాంబాబు ,శ్రీనివాస్, రాజేష్ ,రమేష్ ,అశోక్ , హమీద్ , బాజీ పాషా ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు,పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయం తథ్యం

- సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం తథ్యం అని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.సింగరేణి మండల నాయకులు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తాడని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాల వలన ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, బానోత్ హీరాలల్, గుగులోతు భీముడు, మేదర టోని, షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు జలాశయానికి కొనసాగుతున్న వరద

- పరీవాహక ప్రాంతాల నుంచి చేరుతున్న 42,955 క్యూసెక్కుల నీరు
- 25.20 అడుగులు వద్ద నీటిమట్టం



**పాలేరు ఆర్సి అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:** పాలేరు జలాశయానికి వరద కొనసాగుతోంది. మొంథా తుఫాను కారణంగా ఎగువ వరంగల్, మహబూబాబాద్ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న వరద కారణంగా పాలేరు జలాశయం ఉగ్రరూపం దాల్చింది. గురువారం సాయంత్రానికి 48 వేల క్యూసెక్కుల వరద నమోదు కాగా, శుక్రవారం ఉదయం స్వల్పంగా 43 వేలకు తగ్గింది. 25.70 అడుగులు ఉన్న నీటి మట్టం 25.20 అడుగులకు తగ్గింది. సాయంత్రానికి మరింత తగ్గే అవకాశం ఉంది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.

- తడిసిన పంటలను మద్దతు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్
- అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్).
- సింగరేణి మండల కమిటీ డిమాండ్.



**కారేపల్లి , అక్టోబర్ 31, ప్రజాజ్యోతి:** గత మూడు రోజులుగా మొంథా తుఫాను వలన ఎడతెరపి లేని వర్షాలు కురిసి మండలంలో విపరీతంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి, వరి పంటలకు నష్టం జరిగిందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి మండలం టేకులగూడెం, పోలంపల్లి, పేరేపల్లి, మాదారం తదితర గ్రామాలలో పంట నష్ట సర్వేలను చేయడం జరిగింది. అనంతరం సింగరేణి మండల రెవెన్యూ అధికారికి, వ్యవసాయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి మండలం లో మొంథా తుఫాన్ వలన విపరీతమైన వర్షాలు కురవడం వలన అనేక పంటలు ధ్వంసం అయ్యాయన్నారు. పత్తి, మొక్కజొన్న, తడిసి మొక్కలు వస్తున్నాయన్నారు. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి చేలు కనీసం చేయి పెట్టడానికి వీలు లేకుండా తడిసి మొక్కలు వచ్చి నల్లబారుతుందన్నారు. కాయలు తడిసి మురిగిపోతున్నాయన్నారు. మొక్కజొన్న, మిరప తోటలు, వరి పంట తీవ్రంగా ధ్వంసం అయిందన్నారు. మిరప తోటలు అధిక వర్షాల వలన నీరు నిలిచి నీరుచిచ్చుపడి, ఊటబెట్టి మిరప చెట్లు చచ్చిపోతున్నాయన్నారు. గాలివానకు అనేక గ్రామాలలో పంట నేలమట్టం అయిందన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, వ్యవసాయ శాఖ వారు, ఉద్యానవన శాఖ వారు అప్రమత్తమై వెంటనే పంట నష్ట సర్వేలను నిర్వహించాలన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. తడిసిన పత్తి, మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్నారు. అన్ని మండలాలలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ సింగరేణి, కామేపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్,టి యు సి ఐ సంయుక్త మండలాల కార్యదర్శి ధరావత్ సక్రు, ఏఐయుకేఎఫ్ డివిజన్ నాయకులు పులకాని సత్తిరెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు రావుల నాగేశ్వర రావు, గుమ్మడి ఎర్రయ్య, సోనీ,రామారావు, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

- ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్



**సత్తుపల్లి అక్టోబర్31(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ ఓసీ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ శుక్రవారం రోజున పదవి విరమణ చేయుచున్న ఆహమ్మద్ పాషా (ఈ.పి.జీ.హెచ్ ) , భాస్కర రావు (జనరల్ అసిస్టెంట్ ) లను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహమ్మద్ పాషా,భాస్కర రావు లు సింగరేణిలో సుమారు 37 సంవత్సరాలు రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ, క్రమశిక్షణ తో పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన అహ్మద్ పాషా, భాస్కర రావులు అధికారుల సూపర్వైజర్ల ,తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయ వంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్,ఓల్డ్ సిహెచ్పి ఇన్చార్జ్ చంద్రమౌళి, అసిస్టెంట్ ఫీట్ సెక్రెటరీలు కోటేశ్వర రావు, సురేష్ , ఐ.వి రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్,నాయకులు మురళి, రఫీ, రాము, చంద్రశేఖర్, రత్నాకర్ , నరేందర్ ,కాజా , మంగీలాల్, నరేష్ ,కిషన్ రావు ,రాంబాబు, రవిశంకర్, గాలి వెంకటేశ్వర్లు ,గోపి , శ్రీధర్ , రమేష్, బాలకృష్ణ, లక్ష్మణ్ , రాములు ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ గాంధీ భవన్ లో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ భీమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**పాలేరు ఆర్సి అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:** స్వర్గీయ దివంగత ప్రధాని ఉక్కు మహిళ కీశే ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి కార్యక్రమం కూసుమంచి రాజీవ్ చౌక్ లోని మినీ గాంధీ భవన్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా మంత్రివర్యుల క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై స్వర్గీయ దివంగత ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలోసి.డి.సి చైర్మన్ యరబొలు సూర్యనారాయణ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం,బెల్లంకొండ వెంకన్న,బానోత్ పీర్యా నాయక్,ఇందుర్తి వెంకట్ రెడ్డి, బానోత్ బొంగా నాయక్, జక్కేపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, కూసుమంచి గణపేశ్వరాలయ పాలక మండలి చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి,గుండా భూపాల్ రెడ్డి, బుచ్చి రెడ్డి,శివారెడ్డి,లింగా రెడ్డి,కందుల వెంకన్న,బెల్లంకొండ కిరణ్, షేక్ నాగుల్ మీరా,షేక్ హుస్సేన్,దామల్ల పాపారావ్,సాజీద్ పాషా,కొక్కిరేణి రామనాధం, తంగేళ్ళ చంద్రయ్య,కనతాల నాగయ్య,కొండా మహిపాల్,గుగులోత్ బాబు నాయక్,బాసూ నాయక్,భిష్మాచారి,బుస్సా మాధవరెడ్డి, వీరభద్రం,చెన్ను యాదగిరి, తదితరులు పాల్గొని దివంగత నేతకు నివాళ్ళు అర్పించారు.

## మంత్రి, ఎమ్మెల్యేలతో కలిసి జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న అడపా అనిల్ చౌదరి..





**తల్లాడ, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగలరావు నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, వాకిటి శ్రీహరి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మాట్లాడిన విజయకుమార్. ఖమ్మం జిల్లా యువ నాయకుడు అడపా అనిల్ చౌదరి. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ లో ఉప ఎన్నికల ప్రక్రియలో భాగంగా వెంగళరావు నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఇన్చార్జ్ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు వాకాటి శ్రీహరి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు, వాకిటి శ్రీహరి తోపాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ వెంగళరావు నగర్ ఇన్చార్జి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా యువ నాయకుడు అడప అనిల్ చౌదరి. పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే

- సామినేని రామారావు హత్య బాధాకరం
- కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం దారుణం
- హత్యా రాజకీయాలు చేసేది ఎవరో అందరికీ తెలుసు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,శాసమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, సామినేని రామారావు హత్య చాలా బాధాకరమని నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు లు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత చరిత్ర చూసుకుంటే కాంగ్రెస్ ఎప్పుడూ హింసా రాజకీయాలను ప్రేరేపించడం ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టలేదని విచారణ పూర్తికాకుండానే కాంగ్రెస్సే హత్య చేసిందని కొంత మంది రాజకీయ నాయకులు ఆరోపణలు చేయడం వారి కుటిల బుద్ధికి నిదర్శనం అని అన్నారు. హత్య జరిగిన సంఘటన తెలియగానే డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖండించి హుటాహుటిన పోలీస్ అధికారులకు విచారణ నిమిత్తం ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలియజేశారు.పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కామెంట్స్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఖమ్మం శుక్రవారం పాతర్లపాడు లో జరిగిన హత్యను కాంగ్రెస్ పార్టీకి ఆపాదించాలని చూస్తున్న సిపిఎం నాయకుల వైఖరి బాధాకరం వారి వైఖరిని ఖండిస్తున్నాం.పచ్చ కామెర్ల వచ్చిన వారికి లోకం అంతా పచ్చగా ఉంటుందని అన్నట్లు,హత్య రాజకీయాలు చేసేది ఎవరు ఏమిటి అనేది ఒక్కసారి గత చరిత్ర చూస్తే గోకినేపల్లి, తెల్లారిపల్లి ఈ జిల్లాలో జరిగిన అనేక ఘటనలు చూస్తే ఎవరు హత్య రాజకీయాలు చేస్తున్నారని ఇట్టే తెలిసిపోతుంది.ఆ పార్టీ పెద్దలు జరిగిన ఘటనను కావాలని పక్కదారి పట్టించడం చేస్తున్నారు.జరిగిన ఘటన పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆ చర్యను ఖండిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటాం అంటూ దోషులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు.వెంటనే పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పోలీస్ వారిని క్లూస్ టీం, స్నిపర్ డాగ్స్ రంగంలోకి దింపారు.కానీ కాంగ్రెస్ పార్టీ ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోతుంది అని ఇలాంటి చర్యలకు దిగింది అని సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్ విమర్శలు చేయడం శోచనీయం.ఇలాంటి చర్యల వెనుక భట్టి విక్రమార్క ఉండటం వలనే జరుగుతున్నాయి అని చెప్పడం మరి అత్యంత బాధాకరం.ఇలాంటి మాటలు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే హింస గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు.హింస అనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతానికి వ్యతిరేకం అది జిల్లా ప్రజలందరికీ తెలుసు శుక్రవారం పాతర్లపాడు లో జరిగిన హత్యకు కాంగ్రెస్ పార్టీకి గాని అక్కడ లోకల్ నాయకులకు గాని ఎటువంటి సంబంధం లేదు.దోషులు ఎవరైనా ఎంతటి వారైనా అతిత్వరలోనే పట్టుకొని శిక్ష పడే విధముగా చూస్తామని ఆ విధముగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

గతంలో వేరే గ్రామం లో జరిగిన హత్య,ఈ హత్య కాంగ్రెస్ పార్టీ చేసింది అని చెపుతున్నారు వారు ఏదైతే చెప్పారో గతంలో హత్య జరిగింది అని ఆ గ్రామంలో కూడా సిపిఎం ఎంతటి భయభ్రాంతులకు గురిచేసినా అక్కడ కూడా మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇచ్చి ప్రజలు మీ అబద్ధపు మాటలను,మీ ద్వంద చర్యలను వ్యతిరేకించారు.ఇక్కడ కూడా అలాంటి విధంగానే ఉంటుంది కొద్ది రోజుల్లోనే ఆ దోషులను పట్టుకొని శిక్షించే విధంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుంది.దయచేసి రాజకీయాలను శవరాజకీయాలుగా మార్చొదని.భవిష్యత్ లో ఇలాంటి శవ రాజకీయాలను ఎవరు ప్రోత్సహించోదని మీడియా ద్వారా వారిని కోరుతు

న్నాము పోట్ల నాగేశ్వరరావు కామెంట్స్ ఈ జిల్లాలో హింస తోనే రాజకీయాలు చేసిన పార్టీలు కొన్ని ఉన్నాయి.హింస తోనే ఏదైనా సాధించవచ్చు అని పార్టీలు అనేక ప్రాంతాల్లో ఉన్నాయి.హింసను నమ్మిన ఆ సిపిఎం పార్టీ వారే హింసకు పాల్పడ్డారు తప్పా,సమాజానికి కలుసితం చేయాలని మరే పార్టీ చూడలేదు.సిపిఎం పార్టీ తప్పించి మరే పార్టీ కూడా హింసను ప్రోత్సహించదు.42 ఏళ్లుగా నేను జిల్లా రాజకీయాలు చూస్తున్నా వారితోనే ప్రారంభమైన హింసా రాజకీయాలు వారితోనే అంతం అయ్యాయి అని అనిపిస్తుంది.ప్రస్తుత రాజకీయాలు చూస్తే తెలుస్తుంది.కేవలం మనుగడ కోసమే ఇలాంటి పనులు చేస్తున్నారు..నిర్మాణాత్మక పాత్ర పోషించలేకపోతున్నారు.ఈ రకమైన పరిస్తితుల్లో ప్రశాంతంగా ఉన్న జిల్లాలో ఈ తరహా ఘటనలు ఎప్పుడో మర్చిపోయాం వ్యక్తిగత ఘటనలను, ఎటువంటి ఆధారాలను లేని విషయంలో దోషులు ఇంకా దొరకని ఈ ఘటనలో రాజకీయ ఆరోపణలు చేయడం చాలా పెద్ద దుర్మార్గమైన రాజకీయ చర్య ముందుగానే ఊహించుకొని ఎవరి మీద దుమ్మెతి పోస్తే వారికి రాజకీయ ప్రయోజనం వస్తుంది అని చేసే ఆరోపణలు ఇది రాజకీయాల్లో మంచి పద్ధతి కాదు.నిజానిజాలు బయటకు వచ్చే అంతవరకు వారికి ఓపిక ఉండాలి.భట్టి ఎక్కడ కూడా హింసను ప్రోత్సహించరూ భట్టి గాంధేయ వాదంలో రాజకీయాలు చేస్తున్నారు.భట్టి పై ఇలాంటి ఆరోపణలు చేయడం అని వారు చేసిన విమర్శలు విరమించుకోవాలి.ఎంత తొందరపడి నిజం తెలిసిన రోజున వారు వెనుకకు తీసుకోలేని ఆరోపణలు చేశారు ఈ రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తి మీద ఆరోపణలు చేయడం సరైంది కాదు.మీరందరూ సమయవనం పాటించండి పోలీస్ లు పని చేస్తున్నారు కచ్చితంగా దోషులను బయటకు తీస్తారు.అప్పటి వరకు మీరు తొందరపడి ఆరోపణలు చేయరాదు.ఈ హత్యలో రాజకీయ పరమైన అంశాలు ఉన్నాయా లేదా అనేది కూడా సిపిఎం పార్టీ పరిశీలన చేశారా లేదా చేస్తే నిజంగా ఇలాంటి ఆరోపణలు చేసే వారు కాదేమో మీలాంటి పార్టీ ఇలాంటి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణలు పాల్గొన్నారు.

## తుఫాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక మొంథా తుఫాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర పోషించారని నాళం సతీష్ తెలిపారు.ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో గల లోతట్టు ప్రాంతాలైన బొక్కల గడ్డ, వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్ కాలనీలలో తుఫాన్ సందర్భంగా వచ్చిన ఆపదమిత్రలు బుధ,గురువారాల్లో మున్నేరు లోతట్టు ప్రాంతాల ప్రజలను చైతన్య పరుస్తూ పునరావాస కేంద్రాలకు తరలించుటలో పూర్తిగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ, జిల్లా అధికారులతో సహాయక చర్యలలో చాలా చురుగ్గా పాల్గొన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్ ఆదేశించగా శాలువాల తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు లో ఘనంగా ఏ ఐ టి యు సి 106 వ ఆవిర్భావ దినోత్సవం..




**కల్లూరు, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి:** ఏ ఐ టి యు సి 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మరియు ప్రభుత్వాసుపత్రిలో ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా కార్మికులు జరుపుకున్నారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వంశీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ ఏఐటీయూసీ దీక్షా దినంగా పోరాటాలకు పదును పెడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు జెండా దిమ్మెలకు తోరణాలు ఆవిష్కరించి జెండాను ఎగురవేశారు. దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాల ద్వారా సంపాదించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను మార్చేసి నాలుగు కోడ్ లుగా కార్పొరేటర్లకు అనుకూలంగా మార్చారని అన్నారు. ఏఐటీయూసీ పోరాటాలు చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తూ హక్కులు బాధ్యతలు వేతనాలు పెంపుదల అనేక పోరాటాలు చేస్తూ కార్మికులకు అండగా ఉందని ఈ విధంగా పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఏఐటీయూసీ జెండా తరుపున ఆదరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దామాల దయాకర్ రావు, వజేర్మియా, ప్రకాష్ ,యశోద, మణి రాజు , చింత పంటి శ్రీను మరియు ఆసుపత్రి కార్మికులు వంశీ ప్రమోద్, సురేష్ మేరీ, మధ్యాహ్న భోజన కార్మికులు వెంకట లక్ష్మి , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కల్లూరు లో ఘనంగా సునీత చిన్న తేరేజ్ అమ్మ దేవాలయ మహోత్సవ వేడుకలు.



**కల్లూరు అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:** ఏసుక్రీస్తు పై భక్తి ప్రేమ విశ్వాసంతో అతి చిన్న వయసులోనే పునీతులైన గొప్ప తల్లి సునీత చిన్నతేరెజమ్మ అని ఆంధ్ర – తెలంగాణ రాష్ట్రాల ప్రొవిన్షియల్ రెవ. ఫా. అమృతరాజు అన్నారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పునీత చిన్నతేరేజ్ అమ్మ దేవాలయ 52వ మహోత్సవ వేడుకలను కల్లూరు విచారణ గురువులు రెవ. ఫా. సురేష్ జోషి ఆధ్వర్యంలో ఘనంగా మహోత్సవ వేడుకలను నిర్వహించారు, ఉదయం 10 గంటల నుండి ఆర్ సి ఎం చర్చి ప్రాంగణం కోలాటం, నృత్యంతో గురువులకు స్వాగతం పలుకుతూ అంగరంగ వైభవంగా పునీత చిన్న తేరే జమ్మ దేవాలయ 52 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆటపాటతో సందడి చేస్తూ తీరు గురువులకు స్వాగతం పలుకుతూ కల్లూరు విచారణ సంఘస్తులు, మరియ దళం, యువకులు, సిస్టర్లు గురువులకు ఘన స్వాగతం పలికారు, అనంతరం దివ్య బలి పూజను నిర్వహించి ప్రసంగించారు. ప్రేమ తత్వంతో మరియ మాత యొక్క విశేషాలను క్లుప్తంగా వివరించారు.ఏసుక్రీస్తు యొక్క జీవిత సారాంశమును భక్తులకు బోధించి ఆయన ప్రేమ మానవత్వం కరుణ చూపిన మార్గంలో నడవాలని మన మధ్యలో అద్భుతాలను సృష్టించిన ఒకే ఒక వ్యక్తి ఆయనే యేసుక్రీస్తు అని అన్నారు, అనంతరం కల్లూరు విచారణ పరిధిలోని 10 గ్రామాల ప్రజలకు మహా అన్న ప్రసాదములను అందించారు అనంతరం సాయంత్రం 6 గంటల నుండి అంబేద్కర్ నగర్లోని పురవీధులలో పునీత చిన్నతరేజమ్మ స్వరూపాన్ని, మరియు మాత స్వరూపాన్ని, భక్తులు భారీ సంఖ్యలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర – తెలంగాణ రాష్ట్రాల కౌన్సిలర్ రెవ. ఫా. ధనరాజ్, కల్లూరు సహాయ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయ్, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ ఫ్రాన్సిస్, రెవరెండ్ ఫాదర్ మ్యారియో, రెవరెండ్ ఫాదర్ రాజు, రెవరెండ్ ఫాదర్ మనోజ్, కల్లూరు విచారణ ప్యారిస్ కమిటీ, ఉపదేశకులు, 10 గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి బాల కృష్ణ మరియు ఉద్యానవన అధికారి విష్ణు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను మధిర ఉద్యాన అధికారి ఏ విష్ణు ,ఎర్రుపాలెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలకృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పలు పంటపైర్లను పరిశీలించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల, రామవరం, కొత్తపాలెం, గ్రామాల్లోని వర్షం కారణంగా దెబ్బతిన్న పైర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చూచన సలహాలు సూచించారు. మిరప మరియు కూరగాయల పంటలైన మునగ పంటలను పరిశీలించి వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే నీరు నిలువ లేకుండా చూడాలని,పొలంలో ఉన్న అదనపు నీటిని వెంటనే తొలగించి వరుసల మధ్యలో కాలువలు తెరిచి నీరు త్వరగా బయటికి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.పడిపోయిన మొక్కలకు సపోర్ట్ ఏర్పాటు చేసి నిలబెట్టాలన్నారు. అరటి, మిరప,టమాటా వంటి పంటమొక్కలు పడిపోతే వాటిని మళ్లీ నిలబెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు కారణంగా పైర్లకు కీటకాలు ఆశించే పరిస్థితులు ఉన్నందున కీటక నాసిని నివారణకు తీసుకువవాల్సిన జాగ్రత్తల గురించి సవివరంగా రైతులకు వివరించారు. ముఖ్యంగా మిరప,టమాటా, దోస పైర్లకు ఆంథ్రక్నోజ్, ఆకు మచ్చలు,ఫలవంటి కుళ్ళు రోగాలు ఆశించవచ్చునని, ఆకు మరియు కాయ కుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ (3 గ్రాములు) లేదా మాంకోజెబ్ (2 గ్రాముల) చొప్పున ద్రావణం పిచికారి చేయాలన్నారు. అదేవిధంగావేరు కుళ్ళు నివారణకు నీరు నిలిచిన చోట ట్రైకోడెర్మా, సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ (10 గ్రా/లీ) లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ (3 గ్రా/లీ) చొప్పునమొక్క పొదల్లో పోయాలి.తామర పురుగులు, తెల్ల దోమ వంటివి పెరుగుతాయి కావున వేప నూనె మరియు ఇమిడా క్లోఫ్రిడ్ లేదా పీఫ్రోనిల్, ట్రైమెతాక్సిన్ అనే మందులు పిచికారి చేయాల్సి ఉంటుందని ఆ విధంగా పంట నివారణ చర్యలు చేపట్టినచో చీడ, పీడల భారి నుంచి పంటలను కాపాడుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్



**మధిర, ప్రజాజ్యోతి:** మధిర పట్టణ వాస్తవ్యులు గద్దల దేవదానం రాణి దంపతుల పెద్ద కుమారుడు చిరంజీవి (చిన్న) వివాహము సందర్భంగా స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ ఉప కోశాధికారి శ్రీధర్ ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శులు వాసు కార్యవర్గ సభ్యులు ఆదూరి విజయ్ మోహన్ రావు, క్రిస్టఫర్ ,విజయ్ మరియు గద్దల రాజా, గద్దల నాని, గద్దల రజనీ కాంత్, యశోద, తదితరు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇందిరమ్మకు ఘన నివాళి



**వేంసూరు , అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వేంసూర్ లో గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద వేంసూర్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కోటా సత్యనారాయణ వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మొత్తం బాబు ఘన నివాళులు అర్పించారు.

## జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు



**మధిర, ప్రజాజ్యోతి :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచి అన్ని క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి నవంబర్ నెలలో జరిగే అండర్ 17 కబడ్డీ బాలుర విభాగంలో డి.నాగ అఖిల్ యస్డి .అహ్మద్ బాలికల విభాగంలో డి.ఉదయ శ్రీ ఎస్ .బాల పౌర్ణిక ఎం .మౌనిక వై. నవ్య రెడ్డి తమ పాఠశాల నుండి ఆరు విద్యార్థులు ఎంపికైనారని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు తెలియజేశారు . డైరెక్టర్ చందు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారూ. ఎంపికైన విద్యార్థులు ప్రస్తుతం జిల్లా స్థాయి క్రీడలకు శిక్షణ పొందుతూ సన్నద్ధమవుతున్నారు. వారు నవంబర్ 2 వ తారీకు సర్దార్ పటేల్ స్టేడియంలో జరగనున్న బాలుర అండర్ 17 విభాగంలో పాల్గొంటారు. నవంబర్ 3వ తారీకు తనికెళ్ల జరగనున్న బాలికల అండర్ 17 విభాగంలో పాల్గొంటారు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు గారు, పి.ఇ.టీ.లు ప్రవీణ్ కుమార్, శివ, కరిష్మా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## స్వర్గీయ ఇందిరాగాంధీ కి ఘనంగా నివాళులర్పించిన ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రి,భారతరత్న , ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 41 వ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశ పెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశయాలను కొనసాగించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, టిపిసిసి నాయకులు శీలం ప్రతాప్ రెడ్డి, భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, యరమల పూర్ణచంద్రా రెడ్డి, పంబి సాంబశివరావు, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తలపు రెడ్డి నాగిరెడ్డి, మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, బనావత్ శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి గుడేటి బాబు రావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోటపాటి పాండు రంగారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ శీలం వెంకట్రామిరెడ్డి, మండల నాయకులు మొగిలి అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి, బుర్ర నారాయణ, కర్నాటి సుధాకర్ రెడ్డి, బాలరాజు, ఇనపనూరి భాస్కర్, దేవరకొండ ప్రభాకర్, నంద్రు కిరణ్ కుమార్, కందుకూరు మోహన్ బాబు, దేవరకొండ మాణిక్యమ్మ, మేకల రమేష్, దేవరకొండ రవి తదితరులు నాయకులు పాల్గొన్నారు..

## ఆస్తి కోసం కుటుంబాన్నే హతమార్చిన నిందితుడికి జీవిత ఖైదు

**సత్తుపల్లి అక్టోబర్31(ప్రజా జ్యోతి)** ఆస్తి కోసం కుటుంబాన్నే హతమార్చిన నిందుతుడు పిట్టల వెంకటేశ్వర్లు కు జీవిత ఖైదు శిక్ష విదిస్తూ సత్తుపల్లిలో గౌరవనీయులైన 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ రావు తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే... తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లుకి తల్లి పిచ్చమ్మతో పాటు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. జల్సాలకు అలవాటుపడిన వెంకటేశ్వర్లు రెండేళ్ల కిందట మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని కట్టుకున్న భార్య పిట్టల దుర్గను హత్య చేశాడు. ఈ కేసులో కొంతకాలం జైలు జీవితం గడిపి ఆ తరువాత బెయిల్‌పై బైటికి వచ్చాడు. దుర్గ మరణాంతరం గోపాలపేటలోని నానమ్మ పిట్టల పిచ్చమ్మ వద్దే ఆమె మనవరాళ్లు నీరజ, ఝాన్సీ ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్రమంలో కన్నతల్లి నివాసం ఉంటున్న ఇంటిపై వెంకటేశ్వర్లుకు కన్నుపడింది. తన కొడుకు నేర ప్రవృత్తి గు రించి తెలిసిన పిచ్చమ్మ ఇద్దరు మనవరాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచనలో పడింది. దీంతో తన పేరిట ఉన్న ఆస్తిని తన మనమరాళ్ళ పేరు మీ ద మార్చాలని నిర్ణయించుకుంది. తల్లిపై కక్ష పెంచుకొని హత్యకు ప్రణాళిక రచించి 17.మే 2024 న ముగ్గురుని హతమార్చాడు. కేసు విచారణ అధికారి ఎన్. సాగర్ (సర్కిల్–ఇన్స్పెక్టర్) అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.కె అబ్దుల్ బాషా అనుసంధాన అధికారులు – కె.శ్రీకాంత్ ఎస్సై డి.నాగేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ సి డి ఓ ఎస్ బి. హరిదాస్ హెచ్‌సి చెన్నారావు మర లీకృష్ణలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## సామినేని రామారావు హత్య కేసు అన్ని కోణాల్లో దర్యాప్తు సమన్వయం పాటించండి

- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 5:30 సమయంలో హత్యకు గురైన సామినేని రామారావు హత్య కేసును పోలీస్ శాఖ సీరియస్ తీసుకోవడంతో పాటు ఐదు ప్రతేక బృందలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. హత్య జరిగినట్లు సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్, వివరాలు సేకరించారని తెలిపారు.దర్యాప్తులో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అప్పటి వరకు అందరూ సమన్వయం పాటించాలని అన్నారు.ఊహాజనితమైన కథనాలు,తప్పుడు ప్రచారాలు,ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు.